7.6.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:23 విడిప్రతి రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

**శ్రీ బాలాజీ నేత్రాలయ**

రాఘవ సిటి కాంప్లెక్స్ వీధి, కె.వి.ఆర్. ఆఫీస్ ప్రక్కన, పొగతోట, నెల్లూరు - 1

కంటి చూపు కాపాడుకుంటూ అందరి చూపూ ఆకర్షించండి

మద్రాసులోని డా. ఓ. శివారెడ్డి ప్రాంతీయ నేత్ర వైద్యశాల నందు అత్యున్నత శిక్షణ పొందిన డా. యనమల రమేష్, M.B.B.S., D.O. (DD) కంటి వైద్య నిపుణులు అందిస్తున్న ప్రత్యేకతలు: 1. అత్యాధునిక పరికరములతో దృష్టి లోపములను కనుగొనుట మరియు సరిచేయు సౌకర్యము. 2. కంటి శుక్లమును (కాటరాక్ట్) అద్దములతో చూపు రప్పించుట లేదా ఆపరేషన్ చేసి కంటి లోపలి అద్దము (IOL) అమర్చుట. 3. నీరు కాసుల వ్యాధిని (గ్లాకోమా) మందులతో నయం చేయుట లేదా ఆపరేషన్ చేయుట. 4. మెల్లకన్నుకు ప్రత్యేక చికిత్స. 5. కనుగుడ్డుకు దెబ్బ తగిలినా, ఏదైనా వస్తువు గుచ్చుకొనినా లేక కంటి లోపల ఏదైనా నలుసులు పడినా సత్వరమే సరియైన చికిత్స. 6. దగ్గర చూపు మరియు దూరపు చూపు లోపములను అద్దములతో సరిచేయు సౌకర్యము. 7. చిన్న పిల్లల కంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్స. 8. తలనొప్పి, మైగ్రేన్‌లకు ప్రత్యేక చికిత్స.

# దివాలా నిజమైంది!

## సబ్సిడీ బియ్యమిక ప్రియం; విద్యుత్ రేట్లు రెట్టింపు; పన్నుల రోకటి పోటు?

ఏదైతే జరుగుతుందని భయపడ్డామో, అదే జరిగిపోయింది; ఏదో జరిగి పోతున్నదన్న సందేహం నిజమైంది. రాష్ట్ర ఖజానా దివాలా తీసిందని ప్రభుత్వమే అంగీకరించింది. జీతాలిచ్చేందుకూ చేతిలో పైసలు లేవని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేతులెత్తేశారు. ప్రజలను ఏ పన్నుల రోకటి పోటుతో పొడిస్తే, బాగా నలిగి, నుజ్జునుజ్జు అవుతారో చెప్పండని ప్రజలనే కోరారాయన.

ప్రభుత్వం 6 తేది ప్రకటించిన ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం నిజ పరిస్థితిని యదాతథంగా వెల్లడించింది. సబ్సిడీ బియ్యం పథకం క్రింద 1250 కోట్లు, రైతులకు విద్యుత్ సబ్సిడీ క్రింద 1400 కోట్లు. అదనంగా ఖర్చు అవుతుంటే; మద్య నిషేధం వల్ల 1700 కోట్ల ఆదాయం క్షీణించిందట. అంటే ఈ మూడు అనుత్పాదక, జనాకర్షక పథకాల వ్యయం మొత్తం 4350 కోట్లన్నమాట. గృహ నిర్మాణం, వితంతు పింఛన్, వృద్ధాప్య పింఛన్ తదితర పథకాల ఖర్చు కలిపితే సబ్సిడీల రూపంలో ప్రభుత్వం వెచ్చిస్తున్న మొత్తం 6 వేల కోట్లవుతున్నది; అది బడ్జెట్‌లో సగం. జీతభత్యాలకు 5420 కోట్లు కావాలట. అంటే రాష్ట్ర ఆదాయవనరులు ఈ రెండింటికే సరిపోతున్నాయి. నీటి పారుదల ప్రాజెక్టులు, రోడ్లు, స్కూళ్ళు, ఆస్పత్రులు వంటి వాటి నిర్వహణకు, అభివృద్ధికి ప్రభుత్వం దగ్గర చిల్లిగవ్వ లేదు. ఇంకోక ప్రక్క ప్రభుత్వం చేసిన అప్పులు 17372 కోట్లకు చేరాయి. తెలుగు దేశం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాదిన్నర సమయంలోనే దాదాపు 4500 కోట్ల అప్పు చేశారు; పరిస్థితి ఎంత హీనంగా తయారైందంటే కేవలం అప్పులకు వడ్డీ చెల్లించడానికి ఏటా 1850 కోట్ల అప్పు చేయవలసి వస్తున్నది. పై ఏడాదికి ఆ అప్పుకు వడ్డీకట్టను మళ్ళీ కొత్త అప్పుకు వెతకాల్సి వస్తుంది.

ఈ పరిస్థితులలో వచ్చే నెల జీతాలిచ్చే పరిస్థితి కూడా లేదని, నన్నేమి చేయమంటారో మీరే చెప్పండని ప్రకటించారాయన. ఈ పరిస్థితి ఊహించిందే. ఎప్పుడో రెండు నెలల క్రితమే ప్రభుత్వం జీతాలకు కటకట లాడింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు కాబట్టి పైకి పొక్కకుండా పంటి బిగువున నడిపించేశారు. ఇప్పుడిక మా వల్ల కాదని అధికారులు చేతులెత్తడంతో, చంద్రబాబు ప్రజల ముందు తానూ అదే పనిచేస్తున్నాడు.

ఈ గడ్డు పరిస్థితి నుంచి బయటపడడ మెట్లా? కొత్త పన్నులు

కొరవ 7 పేజీలో

**రాష్ట్ర ప్రజలకు తెలుగు చిప్పల పంపక పథకం ప్రకటిస్తారేమో!**

## ఈ వయస్సులో బోర్డు త్రిప్పి ఏమి సాధిస్తాడు ఎన్‌సి?

వాన ప్రస్థాశ్రమం స్వీకరించవలసిన వయస్సులో నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి గారికి కాంగ్రెస్‌పై వలపు తలపులు మొలకెత్తుతున్నాయి. తెలుగుపీఠ వదిలించుకొని, కాంగ్రెస్ తీర్థం సేవించి పాప విముక్తుడు కావాలని ఉబలాట పడుతున్నాడాయన.

ఈ వయస్సులో, ఈ సమయంలో ఎన్‌సికి ఎందుకీ కోరిక కల్గిందో; ఇప్పుడు బోర్డు త్రిప్పి ఆయన ఏమి సాధించాలనుకొంటున్నారో అర్థమే కావడం లేదు. కాని నిర్ణయం మాత్రం జరిగిపోయి నట్లుంది. ఎవరూ చూడకుండా ముసుగేసుకొని, మసక మసక చీకటి వేళలో, దొడ్డి గుమ్మం ద్వారా కాంగ్రెస్ గూటికి చేరాలని ఎదురు చూస్తున్నారు. రాజమార్గంలో రావడానికి అభిజాత్యం అడ్డు వస్తుందని కాదు.

కొరవ 7 పేజీలో

**నెల్లూరు సెంట్రల్ స్కూల్**

Recognised by Central Board of Secondary Education, New Delhi

రోహిణి నగర్, (ముత్తుకూరు రోడ్డు), నెల్లూరు - 4

**1996 మార్చి - ALL INDIA CBSE - X క్లాసు పరీక్షలలో 100% ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు మా అభినందనలు**

| | | |
|---|---|---|
| పరీక్షకు హాజరయిన వారు .. 42 | | |
| Distinctions .. 29 | I Classes .. 12 | II Class .. 1 |
| 3.6.1996 నుండి స్కూలు పునః ప్రారంభమయినది | 1996-97 విద్యా సంవత్సరమునకు అడ్మిషన్లు జరుగుచున్నవి | |

అనుభవపరులైన ఆంగ్లో-ఇండియన్ ఉపాధ్యాయినులచే K.G. తరగతులలో బోధన

| | | |
|---|---|---|
| కంప్యూటర్ సైన్సు | హాస్టల్ వసతి | బస్సు సౌకర్యము |

K.G. తరగతి విద్యార్థులకు ప్రత్యేక VAN సౌకర్యము కలదు

పూర్తి వివరములకు NCS ఆఫీసు నందు సంప్రదించండి

K.S. RAO .... Correspondent

# నెల్లూరు వార్తలు జమీన్ రైతులో చదివితేనే ఆనందం!



జమీన్‌రైతు రామానాయుడు అవార్డు స్వీకరిస్తున్న బి. పద్మనాభరావు; జస్టిస్ సన్నపురెడ్డి దశరథ రామి రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, తూపిలి వనమాలి

జమీన్‌రైతు వ్యవస్థాపకులు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారి జయంతి సభ 3వ తేదీ సాయంత్రం నెల్లూరు టౌన్‌హాలులో ముక్తసరిగా జరిగింది. జయంతి సభ, అందులో ఒక ప్రఖ్యాత పాత్రికేయునికి సన్మానం జరిపే ఆనవాయితీ అరవై రెండేళ్ళ క్రితం ప్రారంభమైంది. స్వర్గీయ నెల్లూరు శ్రీరామమూర్తి గారు మొదలు పెట్టిన సత్కార్యం ఇది. తెలుగులో ఉద్దండులైన పాత్రికేయులు ఎందరో వున్నారు. వారు ఏ ఇతర భాషా జర్నలిస్టులకు తీసిపోరు. కానీ వారి ప్రతిభను గుర్తించి, గౌరవించే సాంప్రదాయం మాత్రం లేదు. ఆ కొరత తీర్చడానికి; తన చేత పాత్రికేయుడిగా ఓనమాలు దిద్దించి, తెలుగు పత్రికాలోకంలో జమీన్‌రైతుకు ఒక ప్రత్యేక స్థానం సముపార్జించి పెట్టిన స్వర్గీయ రామానాయుడి గారిని సముచిత రీతిలో స్మరించు కోవడానికి ఈ అవార్డుల ప్రదానం ప్రారంభించా రాయన. ఆంధ్ర దేశంలో ఇదొక ప్రాధాన్యత కలిగిన అవార్డుగా ప్రతిష్ఠ చేకూర్చారు శ్రీరామమూర్తి గారు.

**రామానాయుడు జయంతి సభలో అభినందనలు – ఆశీర్వాదాలు!**



జయంతి సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, జస్టిస్ సన్నపురెడ్డి దశరథరామి రెడ్డి, బి. పద్మనాభరావు;

ఈ ఏడాది జయంతి సన్మానం హిందు ఆంగ్ల దినపత్రిక ఢిల్లీ న్యాయ విలేఖరికి ప్రదానం చేయడం జరిగింది. సభకు హైకోర్టు న్యాయమూర్తి, నెల్లూరీయుడు, అత్యున్నత సంస్కారం మూర్తీభవించిన వారు, జస్టిస్ శ్రీ సన్నపురెడ్డి దశరథ రామరెడ్డి గారు అధ్యక్షించారు.

"ఇప్పుడు పత్రికల మధ్య వున్న పోటీ పరిస్థితులలో ఒక చిన్న పత్రిక నడపడం సామాన్య విషయమేమీ కాదు. అందులోనూ కమర్షియల్ పోకడలు లేకుండా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం చిన్న పని కాదు. ఆ కృషిలో విజయ వంతమౌతున్న జమీన్‌రైతును అభినందించాలి" అన్నారు శ్రీ దశరథ రామిరెడ్డి గారు. జాతీయ వార్తలు ఎన్ని పత్రికలలో చదివినా, నిజమో కాదో నిర్ధారించు కోవడానికి 'హిందు'ను చూడడం ఆనవాయితీ; అదే విధంగా నెల్లూరు వార్తలు జమీన్ రైతులో చదివితేనే ఆనందం, తృప్తి కలుగుతుంది అన్నారాయన. రామానాయుడు గారు నిజాయితీగా వార్తలు వ్రాసి, నిర్భీతిగా వ్యవహరించి పత్రికకు ఎనలేని కృషి చేకూర్చి పెట్టారు; ఆ సాంప్రదాయాన్ని కొన సాగించడమే కాక – జమీన్‌రైతు ఇప్పుడు రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా; వాణిజ్య, సాంస్కృతిక, సాంఘిక, సినిమా వార్తలూ ప్రచురిస్తున్నారు. ఇప్పటికే షష్టి పూర్తి చేసుకున్న జమీన్ రైతు నూరేళ్ళ పండుగ కూడా జరిపించు కోవాలని ఆకాంక్షి చారాయన. పద్మనాభరావుతో తనకున్న స్నేహాన్ని ప్రస్తావించి, ఆ మిత్రత్వం తోనే ప్రయాణంలో ఇబ్బందు లెదురైనా భరించి సభకు వచ్చానన్నా రాయన.

రాష్ట్ర మునిసిపల్ ఛైర్మన్ల ఛేంబర్ ఛైర్మన్, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామానాయుడు గారిని నేను చూడలేదు; కాని పత్రికా నిర్వహణ పట్ల ఆయనకున్న నిబద్ధత, అంకిత భావాల గురించి వింటుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఉద్యమ స్ఫూర్తితో ప్రారంభమైన పత్రికలన్నీ ఆ ఉద్యమాలతోనే ఊపిరి కోల్పోయాయి; కాని జమీన్ రైతు మాత్రం ఆనాటి నుండి నేటి వరకు తన విలక్షణ శైలి విడనాడ కుండా నడుస్తూనే వుంది – అన్నారు శ్రీ వివేక.

నెల్లూరు పత్రికాభిమానులకు జమీన్ రైతు చదవాలనే తపన అపారం. పాత రోజుల్లో శుక్రవారం సాయంత్రం జమీన్‌రైతు సంచిక కొని, అందరూ చూచేటట్లు చేత పట్టుకొని నడిస్తేనే తమను రాజకీయాలు తెలిసిన వారిగా జనం నమ్ముతారని భావించే వారు. రామానాయుడు గారు అరవై ఐదేళ్ల నాడు నిర్దేశించిన ఆశయాలను, కొనసాగించాలనే తపన ఇప్పటికీ జమీన్ రైతు యాజమాన్యం విడనాడక పోవడం విశేషం అన్నా రాయన.

జమీన్ రైతు వార్తలది విలక్షణ శైలి; తిట్టినా రెండు సార్లు చదవాలనిపిస్తుంది; పొగిడినా రెండు సార్లు చదవాలనిపిస్తుంది. పత్రికలో విమర్శలు చేసినప్పుడు నాయకులలో ఆవేశాలు ప్రకటితం కావడం పలుసార్లు చూశాను నేను; జైఆంధ్ర ఉద్యమంలో ఆఫీసును, యంత్ర పరికరాలను ధ్వంసం చేశారు. కాని ఆ వారమే పత్రిక అదే అభిప్రాయాలను వెల్లడిస్తూ వెలువడింది. రామానాయుడు గారు ఆ పత్రికకు ఏర్పర్చిన భావ పరమైన పునాదులు అంత పటిష్ఠమైన వన్నారు – వివేకానంద రెడ్డి.

అవార్డు గ్రహీత శ్రీ బి. పద్మనాభ రావు, తాను సన్మానం స్వీకరిస్తు న్నప్పటికీ, అందుకు తాను అర్హుడను కాననే భావం తనలో వుందని


**సింహపురిలో అత్యాధునిక నేత్ర చికిత్సాలయం**

SPECIALISTS IN EYE CARE

**G.V. PRASAD కంటి ఆసుపత్రి EYE HOSPITAL**

16/982–బి, రాఘవ సినీ కాంప్లెక్స్ ప్రక్కన, పొగతోట, నెల్లూరు.



నెల్లూరు, ప్రకాశం మరియు రాయలసీమలోనే ప్రప్రథమం మరియు అత్యాధునికం

2.6.96న జరిగిన మా EYE HOSPITAL ప్రారంభోత్సవమునకు మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసి ఆశీర్వదించిన పెద్దలకు, శుభాకాంక్షలు అందజేసిన సహ డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా కృతజ్ఞతాభి వందనములు.

**డా॥ జి.వి.ప్రసాద్ M.S.,**

కంటి వైద్య నిపుణులు

మెడికల్ రెటీనా మరియు విట్రియస్ (అరవింద కంటి ఆసుపత్రి, మధురై)

IOL & మైక్రో సర్జరీ, కాంటాక్ట్ లెన్స్

(L.V. ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్)

**డా॥ జి.పద్మజ M.B.B.S., D.CH.**

చిన్న పిల్లల వైద్య నిపుణులు



Dr. G.V. PRASAD, M.S.

# రాయి – తురాయి

## ఒక్క వాక్యంలో ఒక పేజీ వార్త – ఓ దీ రామానాయుడు గారి ఘనత!

ప్రతిదినం పత్రికా కార్యాలయా లకు ఎడతెగకుండా వార్తలు వచ్చి పోగు పడుతుంటాయి. విలేఖరులు వార్తలను సేకరించి, తమకు తోచినరీతిలో పేజీలకు పేజీలు రాసి పంపడం వాళ్ళ అలవాటు. ఇట్లా వచ్చిపడిన వార్తలను వెరుపరచి, వాటి వార్తా అర్హతలను మదింపు చెయ్యడం సంపాదక వర్గం చేసేపని; పునరుక్తులను తొలగించాలి; అవసర విషయాలను అవలకు నెట్టేయాలి; ప్రయోజనకరమైన అంశాన్ని గుర్తించి, దాన్ని ఎత్తిరాసి, ప్రాధాన్య క్రమంలో దానికొక చోటు చూపించాలి. ఈ ఎత్తిరాత లోనే సంపాదకుని సత్తా బయట పడేది. అతని చేవ, తేవ, సంస్కారం, భాషాధికారం, చతురత అన్నీ వెల్లడయ్యేది, ఈ సందర్భం లోనే;

అయితే స్వర్గీయ నెల్లూరు వెంకట్రామా నాయుడు గారి హయాంలో అన్నీ ఆయనే; సంపాదకుడూ ఆయనే ; ఉప సంపాదకుడు ఆయనే. కూర్పరి ఆయనే; తీర్పరీ ఆయనే; చెమటలో పుట్టి చెమటలోనే తడిసి పెరిగిన పత్రిక. అప్పుడే కాదు – ఇప్పుడు కూడా స్వేదం లోంచే జమీన్‌రైతు తన వాదాన్ని వినిపిస్తుంది. ఇప్పుడు కాస్తనయం; ఒకరిద్దరు ఉపసంపాదకులైనా ఉన్నారు. అప్పట్లో నాయుడుగారికి తోడెవ్వరు? తోడ్పడే దెవ్వరు? తోడూ తోడ్పాటు ఆయనకు ఆయనే. ఇంతటి నిర్విరామ పరిశ్రమలో కూడ అలు పెరుగని అసహాయ శూరుడాయన. వార్తలు రాసినా, వ్యాఖ్యలు చేసినా, విమర్శించినా, పరామర్శించినా – వాటిల్లో ఒక విశిష్టత, విలక్షణత చూపించడంలో బహు గడసరి ఆయన. పదాల పొందిక, అర్థ గౌరవం, అవసర మనిపిస్తే, చదువరుల పెదవులపై మొలక నవ్వును మొలకెత్తించ గలిగే చమత్కార సౌరభం – ఈ సుగుణాలన్నీ దర్శన మిస్తాయి –

### అగ్నిమిత్ర

ఆయన వార్తా కథనంలో; చిట్టి పొట్టి పదాల పోహళింతలో దిట్టమైన అర్థాన్ని ప్రతిపాదించే ఆయన వాక్య విన్యాసపు హొయలు మనోజ్ఞం. మెతుకు పట్టిచూచినట్లు ఒకే ఒక ఉదాహరణ –

"50 ఏళ్ల క్రితం ఈ వారం–" అనే శీర్షిక జమీన్‌రైతు పాఠకులకు సుపరిచితమే. నేటికి 50 ఏళ్ల కిందట సాంఘిక రాజకీయ ఆర్థిక స్థితిగతు లేమిటి? ప్రజల బతుకులో భాగ్యంలో తేడాలు ఏవైనా ఉన్నాయా? నాటికి నేటికి మనం ఎంతగా మార్పుకు లోనయ్యాం? ఆమార్పు ఏదిశగా? మంచి వైపునకా, చెడు వంకకా? ఈ నిగ్గు – తగ్గుల తారతమ్యం తెలుసుకొని పాఠకులు స్ఫూర్తి పొందడానికి ఈ శీర్షిక బాగా ఉపకరి స్తుంది. 50ఏళ్లనాడు అంటే 1946మే నెల 31న నాయుడుగారు రాసిన ఒక వార్తను పరికించుదాం.

ఊరువిరుపూరు – ఆ ఊళ్లో ఒక ప్రభుత్వ ఆసుపత్రి–ఒక డాక్టరు, నర్సు, మంత్రసానులు, కాంపౌండరు–వగైరా; వీళ్లందరూ ఎవరిపాటికి వాళ్లు రోగులను దబ్బుకోసం పీకుస్తున్నారు. డాక్టరు వృత్తి ధర్మాన్ని ఉజ్జగించి పొలం పుట్రా కొనుక్కొని సేద్యంలో మునగానాం – తేలానాం; ఇదే అదను అనుకొని ఆసుపత్రి సిబ్బంది రోగులబొడ్డు తవిడి మిగిలిన కొరవాసరవా దుడ్డు లాగేసుకొంటున్నారు. ముక్తసరిగా ఇదీ ఆవార్త. దీన్ని బట్టి అప్పట్లో ఈ వార్తరాసినాయన ఇంకెంతరాసుంటాడో ఊహించుకోవచ్చు. ఇంత సమాచారాన్ని నాయుడుగారు ఒకే ఒక వాక్యంలో బంధించిన విధం ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది. ఇదిగో చూడండి ఆవాక్యం–

"మా ఊళ్లో ఆసుపత్రిరౌతు రైతయ్యే టప్పటికి ఆసుపత్రిలోని వారంతా పరిగ ఏరటమే!"

ఒక్క పేజీకి సరిపడే వార్తలోని సారాన్ని పిండి, భావగర్భితంగా, చమత్కార సంభరితంగా వ్రాసిన వాక్యం ఇది. ఇందులో వార్త మాత్రమేకాదు; అంతర్వాహినిగా వ్యాఖ్యను ఇమడ్చటం నాయుడుగారి ప్రజ్ఞాపాటవానికి నిదర్శనం. ముందు వార్తను రాసి, తర్వాత తనీగా వ్యాఖ్యను రాయటం సామాన్యం; అందరూ చేసేపని; కాని వార్తలోనే వ్యాఖ్యను చొప్పించి మెప్పించటం ఇక్కడ విశేషం – నాయుడుగారి విలక్షణత.

పై వార్తలో రౌతు, రైతు–పరిగ అనే పదాలు గమనించదగ్గవి. ఆసుపత్రి గుర్రం – దాని కళ్లెం పట్టి నడిపించే డాక్టర్ రౌతు, రౌతు మెత్తనయితే గుర్రం మూడు కాళ్లతో నడుస్తుందన్న సామెత తెలిసిందే. ఆసుపత్రి పెద్ద అధికారి అయిన డాక్టరే దారి తప్పితే, ఇక చిన్నా చితకా సిబ్బంది పెడదారి పట్టడంలో వింతేమిఉంది. వాళ్ల దృష్టిలో డాక్టరు అలుసైపోతారు. ఆయన అదుపు ఆజ్ఞలకు వాళ్లులొంగి ఉండరు. కాబట్టి అయ్యో తెలివితెచ్చుకొని ధర్మ నిర్వహణలో ఏమరుపాటు లేకుండా నడుచుకోమని డాక్టరుకు సున్నితమైన చురక:

పరిగ ఏరడం– అంటే అందరికీ తెలిసిందే; వరికోతలు, వనకట్టుల్లు ముగిసిన పిమ్మట రాలిన గింజలను బీదా సాదా ఏరుకోవడం. కాసేపు ఆసుపత్రిలో ఉండి, కావలసింది రాబట్టుకొని ఆయన చేలోకి పోలోమని పోతే, సందు చిక్కింది కదా అని సిబ్బంది రోగుల నుంచి కొరవా సరవా పరిగ ఏరేస్తూ వాళ్లను ఏడిపించి ఎద్రమన్ను చేస్తున్నారు అని చమత్కారం.

ఒక చిన్న వాక్యంలో ఇన్ని అర్థ చమత్కారాలను నింపి రాయడం నాయుడుగారికే చెల్లు. నేడు వార్తాశకలాలతో నాయుడుగారి వార్తా కథనాన్ని పోల్చిచూచినట్లయితే అవి నాయుడుగారి వాక్యనిర్మాణ కౌశలం ముందు దిగదుడుపుగానైనా పనికిరావు. న్యూసెన్సు అంతా న్యూసుగా వేషం మార్చుకొంటున్న నేటి వాక్యాలలో కనిపించే వార్తలకు, నాయుడుగారి వార్తా కథనానికి అంతరం దోమకు ఏనుగకు ఉన్నంత–

అనితరసాధ్యం ఆయన మార్గం; అనుకరణకు అలవికానిది జర్నలిస్టుగా ఆయన ఒరవడి!



నెహ్రూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఇందిరాభవన్‌లోని నెహ్రూజీ చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న డిసిసి అధ్యక్షుడు ఆనం సంజీవ రెడ్డి, చెవ్వూరు దేవకుమార్ రెడ్డి, సునీల్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.వి. సుబ్బారెడ్డి


# శ్రద్ధాంజలి

మాకు మార్గదర్శి
మా అభివృద్ధికి కారుకుడు

డాక్టర్ పి. రఘురామిరెడ్డిగారు
(రఘురామిరెడ్డి కంటి ఆసుపత్రి-
వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు)

పరమపదించి 11.6.96 తేదికి
4సంవత్సరాలు గడిచాయి



చతుర్థ వర్ధంతి
సందర్భంలో వారి పవిత్రాత్మకు చిరశాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

పి.శ్యామలమ్మ - భార్య

కుమారులు - కోడళ్లు
పి.జగదీష్‌రెడ్డి - మైథిలి
డా. పి.మహేష్‌రెడ్డి - గాయత్రి

కుమార్తె - అల్లుడు
డా.ఇ.మాధవి - ఇ.అరుణ్

ఉచిత నేత్ర
చికిత్సా శిబిరము

రఘురామిరెడ్డి
కంటి ఆసుపత్రి
వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు

స్వర్గీయ
డాక్టర్ పి.రఘురామిరెడ్డిగారి
చతుర్థ వర్ధంతి సందర్భంగా

వారి కుమారుడు
డా. పి. మహేష్‌రెడ్డి,
M.S., D.O.M.S.,

వారి బృందంచే 11.6.96తేది మంగళవారం ఉదయం 8.00గంటల నుండి మధ్యాహ్నం 2.00గంటల వరకు పరీక్షలు, అవసరమైన వారికి అద్దములు, మందులు ఉచితం. అవసరమైన వారికి 13.6.96తేది ఉచితముగా ఆపరేషన్లుచేసి కంటి అద్దములు ఇవ్వబడును.

ఈ సదవకాశమును ప్రజలు ఉపయోగించుకోవలసిందిగా ప్రార్థన.

11తేది ఉదయం 7 గంటల నుండి 9 గంటల లోపల తమ పేర్లను నమోదు చేసుకున్న వారికి మాత్రమే చికిత్స జరుపగలము.

